# ప్రజాజ్యోతి

## కరీంనగర్

రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి

మంగళవారం 28, జులై 2026 www.prajajyothinews.com పేజీలు :10


## కళాభారతి లో 'ప్రజావాణి'



కరీంనగర్ కార్పొరేషన్, జులై 27(ప్రజా జ్యోతి ):- కరీంనగర్ నగరపాలక సంస్థ ఆవరణలోని కళాభారతి లో సోమవారం 'ప్రజావాణి' కార్యక్రమం జరిగింది. నగరపాలక సంస్థ అదనపు కమీషనర్ ఆయాజ్, డిప్యూటీ కమీషనర్ ఖాధర్ మొహియుద్దీన్, అసిస్టెంట్ కమీషనర్ రాజమనోహార్ నగరంలోని పలు డివిజన్లకు చెందిన ప్రజల నుండి వివిధ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించారు. నగరపాలక సంస్థలో గల ఇంజనీరింగ్ 5, టౌన్ ప్లానింగ్ 11, రెవెన్యూ 1, సానిటేషన్ 3, ఇందిరమ్మ 1 చొప్పున మొత్తం 21ధరఖాస్తులు రావడం జరిగింది. ఇందులో ప్రధానంగా టౌన్ ప్లానింగ్ విభాగం నుండి ఆక్రమణల తొలగింపు, అనాథరైజ్డ్ కన్ స్ట్రక్షన్స్, ఇల్లీగల్ కన్స్ట్రక్షన్స్ సమస్యలు, రెవెన్యూ విభాగం నుండి టాక్స్ రివిజన్, న్యూ ప్రాపర్టీ, నల్లా కనెక్షన్,



## కష్టపడ్డ కార్యకర్తలను కంటికి రెప్పలా

# కాపాడుకుంటా

### – ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి, జూలై 27 (ప్రజాజ్యోతి): కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతీ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, నూతనంగా ఏర్పాటైన పాలకవర్గం రైతుల పట్ల నిబద్ధతతో పనిచేస్తూ వారిలో విశ్వాసం కలిగించేలా కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. చొప్పదండి మండల కేంద్రంలోని ఎస్ ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్ లో సోమవారం జరిగిన చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్, పాలకవర్గ ఆశీర్వాద సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నూతనంగా ఎన్నికైన పాలకవర్గాన్ని సన్మానించి అభినందించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తుందని చెప్పారు. సింగిల్ విండో ద్వారా రైతులకు అందే ఎరువులు, విత్తనాలు, పంట ఋణాల పంపిణీని మరింత సులభతరం చేయడంపై నూతన కమిటీ ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు. ఈ సొసైటీ దేశానికే ఆదర్శంగా ఉండేలా తీర్చిదిద్దాలని కోరారు.

## ఏఐ టెక్నాలజీతో

# పోలీసింగ్‌కు పదును

### – పీటీసీలో శిక్షణ ప్రారంభించిన సీపీ గౌష్ ఆలం



కరీంనగర్ క్రైం, జూలై 27 (ప్రజాజ్యోతి): పోలీసు శాఖలో కృత్రిమ మేధస్సు (ఏఐ)తో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన వినియోగాన్ని పెంపొందించే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ నిర్వహిస్తున్న ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని కరీంనగర్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ (పీటీసీ)లో సోమవారం పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఐపీఎస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. సాంకేతికత వేగ ంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో పోలీసు శాఖ కూడా ఆధునిక టెక్నాలజీని సమర్థంగా వినియోగించి ప్రజలకు మరింత వేగవం తమైన, పారదర్శకమైన సేవలు అందించాల్సిన అవసరం ఉందన్నారు. కృత్రిమ మేధస్సు (ఏఐ), డిజిటల్ ఫోరెన్సిక్స్, సైబర్ సెక్యూరిటీ, డేటా అనలిటిక్స్, స్మార్ట్ సర్వైలెన్స్ వంటి సాంకేతికతలు నేర నియంత్రణ, దర్యాప్తు, ప్రజా భద్రతలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు.

## సర్వాంగ సుందరంగా

# వేములవాడ పట్టణ అభివృద్ధి

### -రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

### -నూతన సెంట్రల్ లైటింగ్ ప్రారంబించిన విప్



## ప్రత్యామ్నాయ పంటల

# సాగుపై ప్రత్యేక దృష్టి సారించాలి

### – గ్రామాల వారీగా పంటల వివరాలు సేకరించండి..

### – జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ బ్యూరో, జులై 27( ప్రజా జ్యోతి ) ఎల్ నినో ప్రభావంతో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో జిల్లాలో ప్రత్యామ్నాయ పంటల సాగుపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా వ్యవసాయ అధికారులను



# రైతన్న సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ వైఫల్యం: మాజీ ఎమ్మెల్యే దాసరి

## – కలెక్టరేట్ ఎదుట బిఆర్ఎస్ భారీ ధర్నా



పెద్దపల్లి ప్రతినిధి జులై 27 ప్రజాజ్యోతి; పెద్దపల్లి రైతాంగం ఎదుర్కొంటున్న తీవ్ర ఇబ్బందులపై ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆరోపించారు. రైతుల సమస్యల పరిష్కారం కోరుతూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం కలెక్టరేట్ ఎదురుగా భారీ ధర్నాను నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కష్టాలను పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని తక్షణమే స్పందించి సాగునీరు, విద్యుత్, ఎరువుల కొరత వంటి ప్రతిష్టంభనలను తొలగించాలని డిమాండ్ చేశారు. అసలే తీవ్ర వర్షం పరిస్థితులతో కొట్టుమిట్టాడుతున్న రైతులను మార్కెట్లో వ్యాపారులు ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తూ దోపిడీకి గురి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ సెంటర్లలో రూ. 266.50 కి లభించాల్సిన యూరియా బస్తాను ప్రైవేట్ ఫెర్టిలైజర్ దుకాణాల్లో చట్టవిరుద్ధంగా రూ. 320కి, డిఏపి బస్తాలను రూ. 1350కి బదులు రూ. 1750కి, ఎన్పీకే (ఫ్లూఖ) బస్తాలను రూ. 1400 కి బదులు రూ. 2300వరకు అధికధరలకు విక్రయిస్తూ వ్యాపారులు రైతులను నిలువునా దోచుకుంటున్నారని ఆరోపించారు. అంతేకాకుండా యూరియా కోసం వచ్చే రైతులకు బలవంతంగా ఇతర ఎరువులు అంటగడుతున్నారని పేర్కొన్నారు. తక్షణమే ప్రైవేట్ దుకాణాలపై తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎల్నినో ప్రభావంతో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల్లో కాళేశ్వరం ప్రాజెక్టులోని అంతర్భాగమైన కన్నెపల్లి మోటార్లను వెంటనే ప్రారంభించి రైతన్నలకు సాగునీరును అందించాలని కోరారు. అప్రకటిత విద్యుత్ కోతల వల్ల వ్యవసాయ మోటర్లు కాలిపోయి రైతులు ఆర్థిక నష్టాలకు గురవుతున్నారని పేర్కొన్నారు. 2014 ముందు రైతులు రాష్ట్రంలో ఎదుర్కొన్న విద్యుత్ సమస్యలను ప్రస్తుత అదే కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి గుర్తు చేస్తుందన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అందించినట్లు నిరంతర 24గంటల ఉచిత విద్యుత్ ను నాణ్యమైన త్రీ ఫేస్ ను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. పెద్దపల్లి నియోజకవర్గంలోని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో మొక్కజొన్న పంట విక్రయించిన రైతులకు బర్దాన్ సంచుల డబ్బును వారి ఖాతాల్లో వెంటనే జమ చేయాలని కోరారు. అనంతరం రైతుల ప్రధాన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్ కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వంగళ తిరుపతిరెడ్డి, నూనేటి సంపత్, మోహన్ రావు, సందీప్ రావు, మార్కు లక్ష్మణ్, మల్లేశం బైరం రామ్ రెడ్డి, రాజమల్లు, గణపతి, కొయ్యడ సతీష్ గౌడ్ సలేంద్ర రాములు, విన్నం రవీందర్ పెంచాల శ్రీధర్, పూదరి చంద్రశేఖర్, స్వామి విక్రమ్ గౌడ్, బాబురావు, శ్రీనివాస్, పడాల సతీష్ గౌడ్, తీగల సదయ్య, చీకటి పోచాలు, ముత్యాల రాజయ్య, రామ్ రెడ్డి, సర్పంచులు గౌడుగుల సతీష్, చొప్పరి ఆంజనేయులు, కొండల్ రాజు, తాడిచెట్టు చామంతి శ్రీకాంత్, శ్వేతా వెంకటేష్, ఆకుల శ్రీనివాస్ గౌడ్, మెడగొని శ్రీకాంత్, దేవయ్య, నూనేటి కుమార్ యాదవ్, లవన్, బాలసాని శ్రీనివాస్ గౌడ్ తో పాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూభారతి రీ సర్వే పై అవగాహన



చొప్పదండి, జులై 27 (ప్రజాజ్యోతి): చొప్పదండి మండలం కోనేరుపల్లి గ్రామంలో సోమవారం భూభారతి రీసర్వే పై గ్రామ రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ నవీన్ కుమార్ రైతులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ పి.నవీన్.కుమార్ తో పాటు ఏడి కిషన్ రావు, ఎంపీడీవో వేణుగోపాలరావు, డిప్యూటీ ఇన్స్పెక్టర్ రామేశ్వర గణపతి, సర్పంచ్ వేణుగోపాలరాజు,సర్వేయర్ శ్రీనివాస్, ఆర్ ఐ త్రిపాల్ సింగ్,గ్రామపాలన అధికారి వీరేందర్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్,ఉప సర్పంచ్ తిరుపతి,వార్డు సభ్యులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# చొప్పదండి సింగిల్ విండో లో 'విత్తన మేళా'



చొప్పదండి, జులై 27 (ప్రజాజ్యోతి): చొప్పదండి సింగిల్ విండోలో సోమవారం నుండి బుధవారం వరకు "విత్తన మేళా" నిర్వహిస్తున్నట్లు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎన్. ప్రియదర్శిని తెలిపారు. ఆరుతడి పంట విత్తనాలు కంది ,మొక్కజొన్న, వివిధ రకాల కూరగాయ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.నీరు తక్కువగా అవసరమయ్యే పంటలు పెసర ,కంది ,నూనె గింజ పంటలు, కూరగాయల లాంటి ఆరుతడి పంటలు వేసుకోవాలని ఏడీఏ అన్నారు. ఉద్యాన శాఖ అధికారి స్వాతి మాట్లాడుతూ ఆయిల్ పామ్ మొక్కలు 90 శాతం సబ్సిడీపై ఒక మొక్కను 20 రూపాయలకే రైతుకు ఇస్తారని తెలిపారు. 70 నుండి 90 శాతం సబ్సిడీపై డ్రిప్ పరికరాలు ఒక ఎకరానికి ఒక సంవత్సరానికి రు. 4,200 చొప్పున నాలుగు సంవత్సరాల వరకు నిర్వహణ ఖర్చులు రైతులకు ఖాతాలో జమ చేస్తారని చెప్పారు. ఇతర పంటలలా కాకుండా ప్రతినెలా దిగుబడి వస్తుందని, 30 సంవత్సరాల వరకు ఇది కొనసాగుతుందని అన్నారు. ఆయిల్ పామ్ లో కోతుల బెడద లేదని, ప్రకృతి వైపరీత్యాలకు నష్టం వాటిల్లదని, ఖచ్చితమైన మార్కెట్ వ్యవస్థ కలిగి స్థిరమైన ఆదాయాన్ని ఇస్తుందని తెలిపారు. ఆసక్తి గల రైతులు వ్యవసాయ ఉద్యాన అధికారులను లేదా ఆయిల్ ఫెడ్ అధికారులను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మమత, ఏ ఈ ఓ లు రమ్యజ్యోత్స్న కవిత సంపత్ యోగేశ్వర్ హెచ్ ఈ ఓ ప్రభాకర్ పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు రాయితీ విద్యను అందించాలి..

## – టీయూడబ్ల్యూజే హెచ్143 జాతీయ కౌన్సిల్ సభ్యులు అంకరి ప్రకాష్



పెద్దపల్లి ప్రతినిధి జూలై 27 ప్రజా జ్యోతి; పెద్దపల్లి జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలందరికీ రాయితీ విద్యను అందించాలని టి యు డబ్ల్యూజే హెచ్ 143 నేషనల్ కౌన్సిల్ సభ్యులు, పెద్దపల్లి జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ మెంబర్ అంకరి ప్రకాష్, టెంజు పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్ లు విజ్ఞప్తి చేశారు. సోమవారం టీయూడబ్ల్యూజే హెచ్– 143 ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు ఒక వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పెద్దపల్లి జిల్లాలో దాదాపు 500 మంది వరకు అక్రిడేటెడ్ జర్నలిస్టులు ఉన్నారని, మరో 200 వరకు నాన్ అక్రిడేటెడ్ జర్నలిస్టులు ఉన్నారని వారి పిల్లలందరికీ రాయితీపై విద్యను పొందే అవకాశం కల్పించాలని కోరారు. గతంలో జర్నలిస్టుకు ఉన్న ఇద్దరు పిల్లలు ఒకరికి పూర్తి ఉచితంగా మరొకరికి 50% రాయితీ విద్యను అందించారని, కానీ ఈ ఏడాది జర్నలిస్టుకు ఉన్న ఇద్దరు పిల్లలకు ఉచిత విద్యను అందించే అవకాశాన్ని పరిశీలించాలని వారు కోరారు. జర్నలిస్టుల విజ్ఞప్తిని సావధానంగా ఆలకించిన జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. జర్నలిస్టుల పిల్లలకు జిల్లాలోని ప్రైవేటు పాఠశాలల్లో రాయితీ విద్యను అందించేందుకు కృషి చేస్తామన్నారు. జిల్లా కలెక్టర్, పెద్దపల్లి జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ చైర్మన్ కోయ శ్రీహర్ష జర్నలిస్టుల అక్రిడేషన్ తో పాటు, జర్నలిస్టుల సమస్యల పట్ల సానుకూలంగా ఉండడం పట్ల జర్నలిస్టుల తరఫున జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో ఇప్పటికే గత రెండు విడతలుగా 450 మంది జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు అందించారని, ఇంకా మిగిలిన ఉన్న జర్నలిస్టుల పట్ల సైతం కలెక్టర్ సానుబుద్ధితో ఉండటం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. జిల్లాలోని వందకు వందశాతం అ–ర్హత గల జర్నలిస్టులందరికి అక్కడేషన్ కార్డు ఇచ్చుకునే అవకాశం రావడం పట్ల వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు తిర్రి తిరుపతి గౌడ్, కత్తెర్ల తిరుపతి యాదవ్, అర్కుట మల్లేష్ యాదవ్, కొయ్యడ తిరుపతి యాదవ్, మేకల సంతోష్, చేగొండ రవి కుమార్ యాదవ్, మాచర్ల వంశీ, తిర్రి సుధాకర్ గౌడ్, సుంకే రాజు, మార్వాక అంజి, తూర్పాటి శ్రీనివాస్ లు పాల్గొన్నారు

# బిజెపి యువమోర్చా నాయకులను ముందస్తు అరెస్టు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నాం

వేములవాడ,జులై,27:ప్రజాజ్యోతి. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరునికి ఉన్నది మా యువమోర్చా నాయకులు నిరసన తెలిపే కార్యక్రమం పెట్టుకుంటే ఈ ప్రభుత్వం అక్రమంగా బిజెపి యువమోర్చా నాయకులను ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించడం వారి వైఫల్యాలకు నిదర్శనం మీరు ఎన్ని ముందస్తు అరెస్టులు చేసి ఆపినా గాని మా పార్టీ మా నాయకత్వం మా కార్యకర్తలు ఎన్నడూ కూడా పోరాటాలకు నిరసనలకు వెనుకడుగు వేయరు ప్రజల కొరకు ప్రజా సమస్యలపై విద్యార్థుల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూనే ఉంటారు ప్రశ్నిస్తూనే ఉంటారు అరచేతిని అడ్డంపెట్టి సూర్యకాంతిని ఆపలేరు రానున్న రోజులలో భారతీయ జనతా పార్టీ ప్రజల పక్షాన విద్యార్థుల పక్షాన ఉద్యోగుల పక్షాన రైతుల పాక్షాన కార్మికుల పక్షాన అన్ని వర్గాల ప్రజల పక్షాన పోరాటం చేయడానికి ముందుంటుంది ఇప్పటివరకు అనేక పోరాటాలు బిజెపి మాత్రమే చేసింది రానున్న రోజులలో తెలంగాణలో బిజెపి మరిన్ని పోరాటాలు చేస్తుందని తెలియజేస్తున్నాము.



## రైతు వేదికలలో విత్తన మేళా రైతులు సద్వినియోగం చేసుకోవాలి

ఇల్లంతకుంట జూలై 27(ప్రజాజ్యోతి) వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులోకి తీసుకురావడం వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల సాగుపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా 27-నుండి 29- వరకు జిల్లా వ్యాప్తంగా రైతు వేదికలలో విత్తన మేళా నిర్వహించబడుతుందనీ అందులో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల రైతు వేదికలో రైతులకు ఆరుతడి పంటలు అయిన కంది, మొక్కజొన్న, పెసర, గడ్డి జొన్న వంటి ధృవీకరించిన విత్తనాలు అందుబాటులో ఉంటాయని మండల వ్యవసాయాధికారి జి ప్రవీణ్ సోమవారం రోజు ఒక ప్రకటనలో తెలిపారు ఇల్లంతకుంట మండలంలోని రైతులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమకు అవసరమైన నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేయగలరని తెలిపారు

## అన్నదానంతో పాటు పండ్లు వాటర్ బాటిల్స్ పంపిణీ

**మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్**



వేములవాడ,జూలై,27:ప్రజాజ్యోతి. సోమవారం రోజున టీటీడి ధర్మశాల రాజన్న భీమేశ్వర ఆలయాల వద్ద అన్నార్తులకు పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. లక్కాకుల నాగ ప్రహ్లాద్ పుట్టినరోజు సందర్భంగా హైదరాబాద్ వాస్తవ్యులు అమ్మానాన్న రవికుమార్ నాగ శిరిష దంపతులు, పెళ్లిరోజు సందర్భంగా నాగుల మౌనిక సాయి నారాయణ దంపతులు, మిర్యాల ఆనందం మల్లమ్మ మిర్యాల పరమేశ్వరయ్య లక్ష్మి గార్ల జ్ఞాపకార్థం మిర్యాల మనోహర్ కుటుంబ సభ్యులు, జగిత్యాల వాస్తవ్యులు నల్ల వసంత సతీష్ దంపతులు అన్నదానం కార్యక్రమం కు విరాళం ఇచ్చారు. మీ పుట్టిన, మీ పెళ్ళిరోజు సందర్భంగా పేదలకు ఒక్క పూట అన్నదానం చేయలను కునే దాతలు ట్రస్టు సభ్యులను గాని ట్రస్ట్ నంబరు 92469 39388 కు సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు. నేటి కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్ సగ్గ రాహుల్ పసుల శ్రీధర్ ముంజ వెంకటేష్ ప్రతాప నటరాజ్ ప్రతాప చందన వంగల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

### బావుసాయిపేట ఇసుక క్వారీ వద్ద రైతుల ఆందోళన



కోనరావుపేట, జూలై .27(ప్రజాజ్యోతి) కొనరావుపేట మండల ం బావుసాం ు ు పేట గ్రామంలోని ఇసుక క్వారీ వద్ద రైతులు సోమవారం తవ్వకాలను అడ్డుకున్నారు. మూడున్నర ఎకరాలకు మాత్రమే అనుమతి ఉన్నప్పటికీ సుమారు 10 ఎకరాల్లో ఇసుక తవ్వుతున్నారని ఆరోపించారు. వర్షాకాలంలో వాగు ప్రవాహం దెబ్బతిని పరివాహక ప్రాంత రైతులకు సాగు ఇబ్బందులు, భూముల కోత వంటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు వెం టనే విచారణ చేసి అక్రమ తవ్వకాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

# కష్టపడ్డ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

**– ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



చొప్పదండి, జూలై 27 (ప్రజాజ్యోతి): కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతీ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, నూతనంగా ఏర్పాటైన పాలకవర్గం రైతుల పట్ల నిబద్ధతతో పనిచేస్తూ వారిలో విశ్వాసం కలిగించేలా కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. చొప్పదండి మండల కేంద్రంలోని ఎస్ ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్ లో సోమవారం జరిగిన చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్, పాలకవర్గ ఆశీర్వాద సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నూతనంగా ఎన్నికైన పాలకవర్గాన్ని సన్మానించి అభినందించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తుందని చెప్పారు. సింగిల్ విండో ద్వారా రైతులకు అందే ఎరువులు, విత్తనాలు, పంట ఋణాల పంపిణీని మరింత సులభతరం చేయడంపై నూతన కమిటీ ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు. ఈ సొసైటీ దేశానికే ఆదర్శంగా ఉండేలా తీర్చిదిద్దాలని కోరారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు, సింగిల్ విండో చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ నిజానపురం చందు, మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటి రెడ్డి పద్మాకర్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పురం రాజేశం, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న, చొప్పదండి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్, పలు గ్రామాల సర్పంచులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, సింగిల్ విండో చైర్మన్లు, నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు రైతులు, ప్రజలు , అధికారులు పాల్గొన్నారు.

# సర్వసభ్య సమావేశంలో 39 ఎజెండా అంశాలకు ఏకగ్రీవ ఆమోదం

**-అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలపై కీలక నిర్ణయాలు**

**-ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలి: ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు**



పెద్దపల్లి, ప్రతినిధి జూలై 27 (ప్రజాజ్యోతి): పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో సోమవారం మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో పట్టణ అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, పరిపాలనకు సంబంధించిన 39 ఎజెండా అంశాలను కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే శ్రీ చింతకుంట విజయరమణారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశానికి ముందు మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సర్వసభ్య సమావేశంలో మున్సిపల్ పాలన, అభివృద్ధి పనులు, ప్రజా సమస్యల పరిష్కారం, వివిధ శాఖలకు సంబంధించిన అంశాలపై విస్తృతంగా చర్చించి 39 ఎజెండా అంశాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. తదుపరి కౌన్సిలర్లు, వార్డు అధికారులు, బీఎల్ఓలు, మెప్మా ఆర్పీలతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలోని 36 వార్డుల్లో ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చేపట్టాలని, ప్రతి కౌన్సిలర్, వార్డు అధికారి, బీఎల్ఓ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అవసరమైతే ప్రతి వార్డులో ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్‌ను ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, వైస్ చైర్‌పర్సన్ ముస్కాన్ నాజ్ నయ్యర్ అలీ, కౌన్సిలర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులు నరేష్, వినయ్, జూనియర్ అసిస్టెంట్లు రమాకాంత్, సురేందర్, వార్డు అధికారులు, మెప్మా ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏఐ టెక్నాలజీతో పోలీసింగ్‌కు పదును

**– పీటీసీలో శిక్షణ ప్రారంభించిన సీపీ గౌష్ ఆలం**



కరీంనగర్ క్రైం, జూలై 27 (ప్రజాజ్యోతి): పోలీసు శాఖలో కృత్రిమ మేధస్సు (ఏఐ)తో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన వినియోగాన్ని పెంపొందించే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ నిర్వహిస్తున్న ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని కరీంనగర్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ (పీటీసీ)లో సోమవారం పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఐపీఎస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో పోలీసు శాఖ కూడా ఆధునిక టెక్నాలజీని సమర్థంగా వినియోగించి ప్రజలకు మరింత వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించాల్సిన అవసరం ఉందన్నారు. కృత్రిమ మేధస్సు (ఏఐ), డిజిటల్ ఫోరెన్సిక్స్, సైబర్ సెక్యూరిటీ, డేటా అనలిటిక్స్, స్మార్ట్ సర్వైలెన్స్ వంటి సాంకేతికతలు నేర నియంత్రణ, దర్యాప్తు, ప్రజా భద్రతలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 2018, 2020, 2024 బ్యాచ్‌లకు చెందిన కానిస్టేబుళ్ల కోసం ఈ శిక్షణ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కరీంనగర్ పీటీసీలో నిజామాబాద్, కరీంనగర్, సిద్దిపేట కమిషనరేట్లతో పాటు ఆదిలాబాద్, నిర్మల్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కామారెడ్డి, కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలకు చెందిన పోలీసు సిబ్బందికి 11 దశల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. ప్రతి దశలో 80 మంది కానిస్టేబుళ్లకు ఐదు రోజుల పాటు శిక్షణ అందించనున్నట్లు వివరించారు. శిక్షణలో భాగంగా ఏఐ ఆధారిత పోలీసింగ్, డిజిటల్ సాక్ష్యాల నిర్వహణ, సైబర్ నేరాల గుర్తింపు, స్మార్ట్ సర్వైలెన్స్, డేటా విశ్లేషణ, దర్యాప్తులో సాంకేతిక వినియోగం, గోప్యతా నిబంధనలు, చట్టపరమైన అంశాలపై నిపుణులు ప్రాయోగిక శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీటీసీ ప్రిన్సిపల్ అదనపు ఎస్పీ ఎం. పిచ్చయ్య, వైస్ ప్రిన్సిపల్ ఏసీపీ గంగాధర్, ఏసీపీలు విజయపాల్ రెడ్డి, బి. నారాయణతో పాటు ఇతర అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# నిర్లక్ష్యంతో,నిరక్షరాస్యులు,వలసకార్మికులు,వృద్దులు,డోర్ లాక్ ఓటర్లు ఓటు హక్కు కోల్పోయి నష్టపోవద్దని విజ్ఞప్తి

**వేములవాడ,జులై,27:ప్రజాజ్యోతి.**ఆగస్టు3తోముగియనున్న"సర్"స్పెషల్ఇంటెన్సివ్రివిజన్లోఅర్హులైనవారుఅప్రమత్తంగాఉండిఓటుహక్కునుపొందాలనివిజ్ఞప్తివిద్యావం తులు ,మేధావులు,సంఘసంస్కర్తలు,కవులు,కళాకారులు,యువ త"సర్"ప్రక్రియలోపాల్గొనిహర్హులకుఓటుకల్పించాలని విజ్ఞప్తితెలంగాణలో ఓటర్ల సమగ్ర స వరణ(సర్)ప్రక్రియఆగస్టు3 వతేదీతోముగియనున్నది,దీనిలో భాగంగా జూన్ 25 నుండి చేప ట్టినఎన్యుమరేషన్,ఫాంలపంపిణీ,స్వీకరణ, డిజిటలైజెషన్,గ డువుఆగస్టు3నముగిస్తోంది,ఎట్టిపరిస్థితు ల్లో,నిర్లక్ష్యంతో నిర క్షరాస్యులు,వలసకార్మికులు,డోర్,లాక్ఓటర్లవజ్రాయుధంలాంటి ఓటు హక్కు కోల్పోయి నష్టపోయి కష్టపడవద్దనిఅన్నారు . పెంచిన 10 రోజుల"సర్"స్పెషల్ ఇంటెన్సివ్రివిజన్గడువుఆగస్టు3తోముగియ నున్నందున ,అర్హులైన ఓటర్లు అప్రమత్తంగాఉండి ఓటు హక్కు పొందాలని,నిరాక్ష రాస్యులు వృద్దులు,డోర్లాక్ఓటర్లు,వలసకార్మికఓటర్లుఓటుహక్కుకోల్పోకుండక్షేత్రస్థాయిలో బీసీసాధికారితసంఘాలు,వి ద్యావంతులు,మేధావులు,సంఘస ంస్కార్తలు,కవులు,కళాకారులు ,విద్యావంతులైన యువత,విద్యార్థులు"సర్"ప్రక్రియలోభాగస్వాములుకావా లని,అర్హులఒక్క రుకూడా ఓటుహక్కుకోల్పోకుండా కృషి చేయా లని రాష్ట్ర బీసీనేత పొలాస నరేందర్ విజ్ఞప్తి చేశారు.



# ఓటర్ మ్యాపింగ్ డ్రైవ్‌ను విజయవంతం చేయాలి

## – ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయ రమణారావు




**సుల్తానాబాద్, జులై 27 (ప్రజా జ్యోతి):** సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలో ఈనెల 28 నుంచి ఆగస్టు 1 వరకు నిర్వహించనున్న ప్రత్యేక ఓటర్ మ్యాపింగ్ డ్రైవ్‌ను సమన్వయంతో విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అధికారులకు, ప్రజాప్రతినిధులకు సూచించారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. మున్సిపల్ పరిధిలో ఇప్పటికే 80 శాతానికి పైగా ఓటర్ మ్యాపింగ్ పూర్తైందని, మిగిలిన ప్రక్రియను ప్రత్యేక డ్రైవ్‌లో పూర్తిచేయాలని ఆదేశించారు. బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి ప్రతి అర్హుడి వివరాలను నమోదు చేయాలని, ఎవరూ ఓటరు జాబితాకు దూరం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అధికారులు, సిబ్బంది, కౌన్సిలర్లు సమన్వయంతో పనిచేసి నిర్దేశిత లక్ష్యాన్ని గడువులోగా పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బిరుదు రాధాకృష్ణ, వైస్ చైర్‌పర్సన్ అంతటి పుష్పలత, తహసీల్దార్ బషీరుద్దీన్, మున్సిపల్ కమిషనర్ టి. రమేష్, ఎంపీడీవో దివ్యదర్శనరావు, కౌన్సిలర్లు ఈర్ల స్వరూప్, గాజుల రాజమల్లు, , గరిగె శోభారాణి, భాకం సాయికిరణ్, ఉట్ల వరప్రదీప్, చింతల రాజు, టి కే ప్రభాకర్, కల్వల శంకరమ్మ, సిద్ధ తిరుపతి, వేగోళం పద్మ అబ్బయ్య గౌడ్, గాదాసు మంజుల, బీఎల్ఓలు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# బొమ్మారెడ్డిపల్లిలో పంట కుంట నిర్మాణానికి స్థల పరిశీలన



**ధర్మారం,జూలై27( ప్రజాజ్యోతి):** పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాల మేరకు ధర్మారం మండలం బొమ్మారెడ్డిపల్లి గ్రామంలో ప్రతిపాదిత పంట కుంట (ఫామ్ పాండ్) నిర్మాణానికి అధికారులు సోమవారం స్థలాన్ని పరిశీలించారు. జలసిరి కార్యక్రమంలో భాగంగా చేపట్టనున్న ఈ పనుల ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసి భూగర్భ జలాల పెరుగుదలకు దోహదపడటంతో పాటు రైతులకు సాగునీటి సమస్యను తగ్గించడమే లక్ష్యమని అధికారులు తెలిపారు. సూపర్ ఎల్‌నినో ప్రభావంతో భూగర్భ జలాలు క్షీణిస్తున్న నేపథ్యంలో వర్షపు నీటిని ఒడిసి పట్టేలా వ్యవసాయ పొలాల్లో పంట కుంటల నిర్మాణానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ఈ సందర్భంగా ప్రతిపాదిత ప్రాంతాన్ని పరిశీలించి, పనుల అమలుకు సంబంధించిన సాంకేతిక అంశాలను అధికారులు సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులు మొక్కలు నాటారు. ఈ పరిశీలనలో డీఆర్డీఓ ఎం. కాళిండి,అదనపు డీఆర్డీఓ, ఎంపీడీవో సుమలత, ఏపీవో రవి,జూనియర్ ఇంజనీర్ మల్లయ్య, టెక్నికల్ అసిస్టెంట్ భూలక్ష్మి పాల్గొన్నారు. అలాగే గ్రామ సర్పంచ్ రాజ్‌కుమార్ దార, పంచాయతీ కార్యదర్శి మనస రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ భాగ్య, గ్రామ రైతులు, గ్రామస్తులు హాజరయ్యారు. అధికారులు రైతులకు పంట కుంటల వల్ల కలిగే ప్రయోజనాలను వివరించి, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# కారు ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దారి మైసమ్మ కి ఘనంగా పూజలు

## – భక్తులకు అన్నదానం



**జమ్మికుంట, జూలై 27 (ప్రజాజ్యోతి):** జమ్మికుంట కారు ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హుజురాబాద్ రోడ్డులోని పాల కేంద్రం వద్ద కొలువై ఉన్న దారి మైసమ్మ అమ్మవారి తొలి వార్షికోత్సవ వేడుకలు సోమవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసి, పూజారుల సమక్షంలో విశేష పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేయడంతో పాటు సుమారు 200 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమాన్ని అసోసియేషన్ అధ్యక్షుడు యాంసాని శంకరయ్య ఆధ్వర్యంలో నిర్వహించగా, ఉపాధ్యక్షుడు మాచర్ల వినయ్ కుమార్, మహమ్మద్ రఫీక్, సమ్మయ్య, కొమురయ్య, మిరియాల కార్ రాజు, అక్బర్, రాజేష్, లచ్చన్న తదితర అసోసియేషన్ సభ్యులు, కారు డ్రైవర్లు, ఓనర్లు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జమ్మికుంట--భూపాలపల్లి బస్సు సర్వీసులు ప్రారంభం



**జమ్మికుంట, జూలై 27 (ప్రజాజ్యోతి):** జమ్మికుంట నుంచి భూపాలపల్లికి కొత్త ఆర్టీసీ బస్సు సర్వీసులను ప్రారంభించినట్లు హుజూరాబాద్ డిపో మేనేజర్ రవీంద్రనాథ్ తెలిపారు. ఈ బస్సులు ప్రతిరోజూ జమ్మికుంట నుంచి ఉ.7.30, 9.45లకు, మ. 12.30, 2.45 గంటలకు బయలుదేరుతాయన్నారు. మొగుళ్ళపల్లి, చిట్యాల, జడలపేట మీదుగా భూపాలపల్లి చేరుకుంటాయని పేర్కొన్నారు. ప్రయాణికులు, విద్యార్థులు ఈ రవాణా సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఎం కోరారు.

## రైతు వేదికలో – విత్తన మేళా



**గంగాధర జూలై 27: (ప్రజా జ్యోతి):** గంగాధర మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం వ్యవసాయ శాఖ అధికారులు విత్తన మేళాను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, కరీంనగర్ శాస్త్రవేత్త డా. పి మధుకర్ రావు హాజరయ్యారు. ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా ఉన్నందున ప్రత్యామ్నాయ పంటలను ప్రస్తుతం రైతులు వేయవలసిన పంటల గురించి రైతులకు శాస్త్రవేత్త డా. పి మధుకర్ రావు అవగాహన కల్పించరు. ఈ మేళా జూలై 27 నుండి జూలై 29 వరకు కొనసాగనుంది. రైతులు ఇట్టి అవకాశాన్నీ సద్వినియోగ పర్చుకోవాలని మండల వ్యవసాయ అధి కారి రాచకొండ శ్రీనివాస్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయధికారి రాచకొండ శ్రీనివాస్, ఏఈఓ లు గోవర్ధన్ , గోపీ చంద్, వెంకటస్వామి, సౌమ్య, సాయి కృష్ణ, పిఎసిస్ సీఈవో రమేష్ మరియు ఫర్టిలైజర్ షాప్స్ డీలర్స్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కలాం సేవలు చిరస్మరణీయం

## – డాక్టర్ వి. నరేందర్ రెడ్డి



కరీంనగర్ ఎడ్యుకేషన్, జులై 27(ప్రజాజ్యోతి) భారతదేశ మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు. కలాం వర్ధంతిని పురస్కరించుకొని కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వపించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ నరేందర్ రెడ్డి.. పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కలాం చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు బోధిస్తూ, యువతను ప్రేరేపిస్తూ చివరి క్షణాలను గడిపిన కలాం జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమన్నారు. దేశ అభివృద్ధిలో కలాం కీలక పాత్ర పోషించారని, అంతరిక్షం, రక్షణ రంగాల అభివృద్ధికి విశేష సేవలు అందించారని పేర్కొన్నారు. పోఖ్రాన్-2 అణు పరీక్షల్లో కీలక బాధ్యతలు నిర్వహించారని గుర్తుచేశారు. ఆయన సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం భారతరత్న పురస్కారంతో సత్కరించిందన్నారు. 2002 నుంచి 2007 వరకు రాష్ట్రపతిగా ప్రజల మనసులు గెలుచుకున్న కలాం, విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానంతో పాటు దేశభక్తి, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు నిరంతరం కృషి చేశారని తెలిపారు. కలాం ఆలోచనలు, ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించి, రెండు నిమిషాలు మౌనం పాటించి కలాం గారికి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామ సంఘాల వీఓ అధ్యక్షులు,వీఓఏలతో సమీక్ష సమావేశం

ధర్మారం, జూలై 27(ప్రజాజ్యోతి):ధర్మారం మండలంలోని ప్రగతి మండల సమాఖ్య కార్యాలయంలో గ్రామ సంఘాల (వీఓ) అధ్యక్షులు, వీఓఏలతో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని సమీక్షిస్తూ,జలసిరి కార్యక్రమాన్ని ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లేందుకు కార్యాచరణపై చర్చించారు. ఈ సందర్భంగా ఫార్మ్ పాండ్లు (పంట కుంటలు), ఇంకుడు గుంతల నిర్మాణం, వర్షపు నీటి సంరక్షణ చర్యలు, భూగర్భ జలాల పెంపు వంటి అంశాలపై అధికారులతో పాటు ప్రతినిధులు విస్తృతంగా చర్చించారు. అనంతరం జలసిరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనే సంకల్పంతో అందరూ జలసిరి ప్రతిజ్ఞ చేశారు. ఈ సమావేశంలో డీఆర్డీఓ ఎం. కాళిండి, ఈజీఎస్ ఏపీడీ రవికుమార్, ఎంపీడీఓ సుమలత, ఏపీఎం దమ్మల పోషం, ఏపీఓ రవి తో పాటు సంబంధిత శాఖల అధికారులు,సిబ్బంది, వీఓ అధ్యక్షులు,వీఓఏలు పాల్గొన్నారు. గ్రామస్థాయిలో జల సంరక్షణ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి, ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని అధికారులు సూచించారు.....

## ఈడీల కమిటీ అంగీకరించిన డిమాండ్లను తక్షణమే అమలు చేయాలి

### – మంథని బస్ డిపో ఎదుట ఎస్ డబ్ల్యూ ఎఫ్ ధర్నా



మంథని, జూలై 27 (ప్రజాజ్యోతి): ఈడిల కమిటి అంగికరించిన అంశాలను వెంటనే అమలు చేయాలని మంథని బస్ డిపో వద్ద స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ మంథని డిపో కమిటీ గౌరవ అధ్యక్షుడు బూడిద గణేష్ మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులు చేసిన సమ్మె సందర్భంగా ప్రభుత్వ పరిధిలో ఉన్న మూడు డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరిస్తుందని ,మిగతా 29 డిమాండ్లను యాజమాన్యం పరిష్కరిస్తుఃదని ప్రభుత్వం చెప్పిందన్నారు. అందులో భాగంగానే 29 అంశాల పరిష్కారం కోసం యాజమాన్యం ఈడీల కమిటీని నియమించిగా సమావేశమై కొన్ని డిమాండ్లను పరిష్కరించడానికి అంగీకరించిందన్నారు. ఉద్యోగ భద్రతపై కమిటీ వేస్తామని,కార్మికులకు ఇస్తున్న అలవెన్స్ లపై 80 శాతం పెంపుదల చేస్తామని, బ్లడ్ విన్నెర్స్ స్కీం లో వచ్చిన వారిని రెగ్యులరైజ్ చేస్తామన్నట్లు తెలిపారు. టెస్ట్ పాస్ అయిన వారికి వెంటనే జూనియర్ అసిస్టెంట్ పోస్టింగ్స్ ఇస్తామని,శాస్త్రీయ పద్ధతిలో రూట్ సర్వే చేసి డిపో మేనేజర్, రీజియన్ మేనేజర్ స్థాయిలలో చర్చలు జరిపి పని భారాన్ని తగ్గిస్తామని,రిటైర్డ్ కార్మికులకు రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లిస్తామని అంగీకరించిన ఇంతవరకు అమలు చేయలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈడీల కమిటీ అంగీకరించిన డిమాండ్లను తక్షణమే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ కరీంనర్ జోనల్ సహాయ కార్యదర్శి మలుగూరు రాజయ్య, సిఐటియు నాయకులు ఆర్ల సందీప్, డిపో కార్మికులు పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ పంటల సాగుపై ప్రత్యేక దృష్టి సారించాలి

### – గ్రామాల వారీగా పంటల వివరాలు సేకరించండి..

### – జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా



కరీంనగర్ బ్యూరో, జులై 27(ప్రజాజ్యోతి)ఎల్ నినో ప్రభావంతో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో జిల్లాలో ప్రత్యామ్నాయ పంటల సాగుపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా వ్యవసాయ అధికారులను ఆదేశించారు. సోమవారం రాత్రి కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె పలు కీలక సూచనలు చేశారు. వర్షాభావ పరిస్థితులను రైతులకు పూర్తిగా వివరించి, తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటల వైపు వారిని చైతన్యపరచాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా కందులు, పెసలు, నూనెగింజల పంటలు, ఇతర పప్పుధాన్యాలు, కూరగాయల సాగును పెద్ద ఎత్తున చేపట్టేలా రైతులను ప్రోత్సహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు పెద్ద ఎత్తున రైతులు చేపట్టేలా చూడాలని సూచించారు. ప్రతి గ్రామంలో ఏ పంట ఎంత విస్తీర్ణంలో సాగు చేస్తున్నారనే వివరాలను క్షేత్రస్థాయిలో పక్కాగా సేకరించి, ఎప్పటికప్పుడు నివేదికలు సిద్ధం చేయాలని సూచించారు. గతంతో పోలిస్తే ప్రస్తుతం భిన్నమైన వాతావరణ పరిస్థితులు ఉన్నందున రైతులకు వాస్తవ పరిస్థితులను వివరించి, పరిస్థితులకు అనుగుణంగా సాగు విధానాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలో నిర్వహిస్తున్న విత్తన మేళాలను సమర్థవంతంగా నిర్వహించి రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, వ్యవసాయ అధికారులు గ్రామాల్లో నిరంతరం పర్యటిస్తూ రైతులకు సలహాలు, సూచనలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జగన్‌మోహన్‌రెడ్డి, వ్యవసాయ సాంకేతిక అధికారులు పాల్గొన్నారు.

# రాజీవ్ రహదారిపై విషాదం.. లారీని ఢీకొని రైతు మృతి



కరీంనగర్ క్రైం, జూలై 27 (ప్రజాజ్యోతి): కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ రైతు మృతి చెందాడు. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం రేగడి మద్దికుంట గ్రామానికి చెందిన ఆవుల అంజయ్య (56) ఆదివారం రాత్రి తన పల్సర్ మోటార్‌సైకిల్‌పై పెద్దపల్లి నుంచి కరీంనగర్ వైపు వస్తుండగా, ముగ్ధంపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల సమీపంలో రహదారి పక్కన ఇటుకల లోడుతో నిలిపి ఉంచిన లారీని వెనుక నుంచి ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన అంజయ్యను స్థానికులు 108 అంబులెన్స్ ద్వారా కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడి భార్య ఆవుల సారమ్మ సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేయగా, కరీంనగర్ రూరల్ పోలీసులు ప్రభుత్వ ఆసుపత్రిలోనే ఆన్-సైట్ ఎఫ్ఐఆర్ నమోదు చేసి,శవ పంచనామా నిర్వహించి పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. రహదారిపై నిర్లక్ష్యంగా ఇటుకల లోడుతో లారీని నిలిపివేయడం వల్లే ప్రమాదం జరిగిందని సారమ్మ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు ప్రమాదానికి కారణమైన లారీని స్వాధీనం చేసుకుని పరారీలో ఉన్న లారీ డ్రైవర్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని కరీంనగర్ రూరల్ ఇన్‌స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి తెలిపారు.

# కలలు కనండి,సాకారం చేసుకోండి

– పేపర్ బాయ్ నుండి ప్రెసిడెంట్ వరకు ఎదిగిన అబ్దుల్ కలాం

– విక్కుర్తి లక్ష్మీనారాయణ ప్రధానోపాధ్యాయుడు



వేములవాడ,జులై,27:ప్రజాజ్యోతి. కలలు కనండి.. సాకారం చేసుకోండి అంటూ భారత యువతను తట్టిలేపిన మహా పురుషుడు, ఆధునిక క్షిపణి పితామహుడు, అపర మేధావి, నిరాడంబరుడు, మాజీ రాష్ట్రపతి భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 11వ, వర్ధంతి సందర్భంగా ప్రాథమిక పాఠశాల న్యూ అర్బన్ కాలనీ వేములవాడలో కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ " ప్రపంచం గర్వించదగిన గొప్ప శాస్త్రవేత్త,భారత రక్షణ రంగాన్ని ప్రపంచ స్థాయికి చేర్చేందుకు విశేష కృషి చేసిన మాహనీయుడు అబ్దుల్ కలాం అని, భారతదేశ 11వ రాష్ట్రపతిగా, మిస్సైల్ మ్యాన్ గా డాక్టర్ అబ్దుల్ కలాం ప్రసిద్ధుడని, కలాం అక్టోబర్ 15, 1931 న తమిళనాడులోని రామేశ్వరంలో జన్మించాడని, కలం తండ్రి జైనులద్దీన్ పడవ యజమాని, తల్లి ఆషియమ్మ గృహిణి అని, పేదరికంలో పెరిగిన కలాం చిన్నతనంలో కుటుంబానికి సాయంగా వార్తాపత్రికలు అమ్మారని, మద్రాస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుండి ఏరోనాటికల్ ఇంజనీరింగ్ పూర్తి చేశారని, 1958 లో డిఆర్డీఓ లో శాస్త్రవేత్తగా చేరారని, 1969లో ఇస్రో కు మారి భారతదేశపు తొలి స్వదేశీ ఉపగ్రహ ప్రయోగ వాహనం 'ఎస్. ఎల్. వి– 3' ప్రాజెక్ట్ డైరెక్టర్ గా పని చేశారని, దేశ క్షిపణి వ్యవస్థల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించి 'మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా' గా గుర్తింపు పొందారని, 1998లోని పోఖ్రాన్–2 అణు పరీక్షల్లో ప్రధాన పాత్ర వహించి భారత్ ను అణు శక్తి దేశంగా నిలిపారని, 2002 నుండి 2007 వరకు భారతదేశ 11వ రాష్ట్రపతిగా సేవలందించారని, ప్రజల రాష్ట్రపతిగా పేరుగాంచారని, భారత ప్రభుత్వం నుంచి 1981 లో పద్మభూషణ్, 1990 లో పద్మ విభూషణ్, 1997 లో దేశ అత్యున్నత పౌర పురస్కారం 'భారతరత్న' అందుకున్నారని, 'వింగ్స్ ఆఫ్ ఫైర్,' ఇగ్నైటెడ్ మైండ్స్' వంటి స్ఫూర్తిదాయక పుస్తకాలు రాశారని, విద్యార్థులకు పాఠాలు చెబుతుండగా గుండెపోటు రావడంతో, జూలై 27, 2015 న మేఘాలయలోని షిల్లాంగ్ లో తుది శ్వాస విడిచారని, నేటి యువ శాస్త్రవేత్తలకు అబ్దుల్ కలాం జీవితం ఆదర్శపాఠమని" పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత, అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల, పులి శారద మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికుల పక్షాన బీఆర్ఎస్ పోరాటం:

– ఎమ్మెల్యే గంగుల కమలాకర్



కరీంనగర్ బ్యూరో. జులై 27 (ప్రజాజ్యోతి) తెలంగాణ ఉద్యమంలో ఆటో కార్మికుల పాత్ర మరువలేనిదని, వారి హక్కుల సాధన కోసం బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుందని కరీంనగర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. వచ్చే ఆగస్టు 1వ తేదీన కరీంనగర్‌లో నిర్వహించనున్న ఆటో కార్మిక దినోత్సవం ను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఆటో కార్మిక దినోత్సవంకు సంబంధించిన వాల్పోస్టర్లను నేడు వారి క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు? ఈ సందర్భంగా కేసీఆర్ ప్రభుత్వ హయాంలోని సంక్షేమ ఫలాలను, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆయన వివరించారు. ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమ సమయంలో ఆటో కార్మికులు క్రియాశీలకంగా వ్యవహరించడమే కాకుండా, ఉద్యమకారులకు ఉచిత ప్రయాణాలు కల్పించి తమ మద్దతు తెలిపారని తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో ఆటో కార్మికులను అన్ని విధాలుగా ఆదుకున్నామని గంగుల గుర్తుచేశారు. ప్రమాదవశాత్తు ఆటో కార్మికుడు మరణిస్తే రూ. 5 లక్షల ప్రమాద బీమా అందజేయడంతో పాటు, రోడ్ టాక్స్ మాఫీ చేసి వారి కుటుంబాలకు భరోసా కల్పించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆటో కార్మికుల బతుకులు కష్టాల్లో పడ్డాయని మండిపడ్డారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం ద్వారా ఆటో కార్మికులు ఉపాధి కోల్పోయారని తెలిపారు. ఉచిత బస్సు కు వ్యతిరేకం కాదన్న గంగుల ప్రభుత్వం ఉచిత బస్సు ప్రకటన సమయంలో ఆటో కార్మికులకు నెలకు ఇస్తామన్న ఆర్థిక సహాయం (రూ. 1,000) హామీని ఇప్పటివరకు అమలు చేయలేదని ఎత్తిచూపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు కార్మికుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.?ఆటో కార్మిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో అమలైన సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎత్తేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ పథకాలను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా, ప్రభుత్వం ఇస్తానన్న రూ. 12 వేల సహాయాన్ని అందించాలని, కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని కోరారు.?ఈ సమావేశంలో ఎమ్మెల్యే గంగులతో పాటు బీఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్, ఆటో కార్మిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు బోనాల శ్రీకాంత్, ఎడ్ల అశోక్, ఐలేందర్ యాదవ్, గందె మహేష్, నాయకులు.. కర్ర సూర్య శేఖర్, నేతి రవి వర్మ, మిడిదొడ్డి నవీన్,జిపి స్వామి , ఆటో కార్మిక సంక్షేమ సంఘం బాధ్యులు.. పలువురు ఆటో డ్రైవర్లు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## పిహెచ్‌డీ డాక్టరేట్ పట్టా పొందిన ఆవాల హరిబాబు



వీణవంక, జులై 27(ప్రజాజ్యోతి ) వీణవంక మండలం కొండపాక గ్రామానికి చెందిన విద్యార్థి నాయకుడు ఆవాల హరిబాబు ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు విభాగంలో "ఉత్తర తెలంగాణ పాటలు -- సామాజిక చైతన్యం" అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను పిహెచ్‌డీ డాక్టరేట్ పట్టా పొందారు. ప్రొఫెసర్ కాశీం పర్యవేక్షణలో ఈ పరిశోధన పూర్తి చేశారు. ఉత్తర తెలంగాణ ఉద్యమాల్లో పాటల సామాజిక, సాంస్కృతిక పాత్రను శాస్త్రీయంగా విశ్లేషించిన ఈ పరిశోధనకు పలువురు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా తన గురువులు, అధ్యాపకులు, కుటుంబ సభ్యులు, మిత్రులు, పరిశోధనకు సహకరించిన అందరికీ హరిబాబు కృతజ్ఞతలు తెలిపారు.

## రైతులకు విజయ డైరీ రుణ సౌకర్యం



సుల్తానాబాద్, జులై 27: (ప్రజా జ్యోతి) రైతులు పాడి పరిశ్రమలో ఆర్థికంగా ఎదగేందుకు విజయ డైరీ ద్వారా బ్యాంకు లింకేజీ రుణ సౌకర్యం కల్పిస్తున్నట్లు సుల్తానాబాద్ విజయ డైరీ బీఎంసీయూ ఇన్‌చార్జి బొంకూరి ఐలయ్య యాదవ్ తెలిపారు. రైతులు పాడి ఆవులు, బర్రెల కొనుగోలు చేసేందుకు రూ. 2 లక్షల వరకు రుణం అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. రుణంతో కొనుగోలు చేసిన పాడి పశువుల ద్వారా ఉత్పత్తి అయ్యే పాలను విజయ డైరీకి సరఫరా చేయడం ద్వారా వచ్చే ఆదాయంతో రుణాన్ని సులభంగా చెల్లించే అవకాశం కల్పించామని తెలిపారు. ఈ పథకం ద్వారా రైతుల ఆదాయం పెరగడంతో పాటు పాల ఉత్పత్తి కూడా వృద్ధి చెందుతుందని అన్నారు. సుల్తానాబాద్ మండలంలోని అన్ని గ్రామాల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పథకానికి సంబంధించిన పూర్తి వివరాల కోసం 98499 18991 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

## బాధితుడికి 75 వేల ఎల్ ఓ సి. అందజేత. ప్రభుత్వ విప్పు చింతకుంట విజయ రమణారావు.



కాల్వ శ్రీరాంపూర్ జూలై 27 (ప్రజా జ్యోతి) కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పందిళ్ళ గ్రామానికి చెందిన. నల్లగొని మారయ్య అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స కొరకు చేరాడు. ఆయనకు ఆర్థిక సహాయంగా ప్రభుత్వ విప్పు చింతకుంట విజయ రమణరావు తన స్వగృహంలో శివ పల్లిలో సీఎం సహాయ నిధి నుండి మంజూరైన రూపాలు 75 వేల ఎల్ఓసిని. సోమవారం బాధితునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్యగౌడ్. డిసిసి జిల్లా కార్యదర్శి మాజీ ఎంపీటీసీ రావి సదానందం. మాజీ సర్పంచులు శంకర్ గౌడ్ దేవేందర్రావు కాంగ్రెస్ పార్టీ నాయకుడు పోతర వేణ మహేందర్ తదితరులు ఉన్నారు.

## రైతులు ఆరో త డి పంటలనే వేసుకోవాలి.

– మండల వ్యవసాయ అధికారి సంధ్య.



కాల్వ శ్రీరాంపూర్ జూలై 27 (ప్రజా జ్యోతి) రైతులు ఎలినోవ పరిస్థితుల దృశ్య వర్షాలు సక్రమంగా పడే పరిస్థితి లేదని ఆరోతడి పంటలను వేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సంధ్య రైతులకు సూచించారు. కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో గల. రైతు వేదికలో రైతులతో సోమవారం రోజున. ఆరో త డి పంటలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో. ఏఈవోలు. సతీష్. ఈశ్వర్ రెడ్డి. శ్రీనివాసరెడ్డి. సంకీర్తన. స్పందన .తదితరులు ఉన్నారు.

## ఉద్యమకారులకు ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన సంక్షేమ పథకాలు వెంటనే అమలు చేయాలి



మంథని, జూలై 27 (ప్రజాజ్యోతి): తెలంగాణ ఉద్యమకారులకు రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన సంక్షేమ పథకాలు వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంథని విజయకుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వేల్పుల గట్టయ్య. మంథని మండల అధ్యక్షుడు కాసిపేట సాంబన్న, తెలంగాణ విద్యార్థి యువత అధ్యక్షుడు కొండేల మారుతి లు డిమాండ్ చేశారు. మంథని విద్యార్థి యువత కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేకే కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉద్యమకారులతో సంప్రదింపుల ప్రక్రియలో భాగంగా ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఇంటి స్థలం, ఉపాధి, వైద్యం, పెన్షన్‌తో కూడిన సమగ్ర సంక్షేమ పథకాలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ నాయకులు డిమాండ్ చేశారు. ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ప్రతి ఉద్యమకారుడికి 250 గజాల ఇంటి స్థలం, నెలకు రూ. 25 వేల పెన్షన్, రూ. 1000 కోట్లతో ఉద్యమకారుల కార్పొరేషన్ ఏర్పాటు, ఉచిత వైద్యం, ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాల్లో 20 శాతం వాటా కల్పించాలని, ఉద్యమకారుల పిల్లలకు ఉచిత విద్య వంటి సంక్షేమ పథకాలను అందించాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యమకారులకు శాశ్వత సామాజిక భద్రత కల్పించాలని, ఈ ప్రక్రియలో కాలయాపన చేయకుండా సత్వర న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కేకే కమిటీని ఏర్పాటు చేసిన, కమిటీకి వినతి పత్రాలు ఇచ్చిన స్పందన లేదని, రాష్ట్ర ప్రభుత్వం కేకే కమిటీ ద్వారా ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను ఆగస్టు 15 వ తేదీ లోపు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాలయాపన చేస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. వెంటనే తమ సమస్యలు పరిష్కరించకపోతే సెక్రెటరీ వద్ద భారీ సంఖ్యలో రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారుఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారులు మంథని మండల ప్రధాన కార్యదర్శి జాడి జంపన్న, జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రం దేవేందర్, మంథని నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షుడు మంథని సాయికుమార్, మంథని సంపత్, రోడ్డ లింగన్న, ముసుకుల ప్రభాకర్ రెడ్డి, నామని ప్రదీప్, కుడుదుల లక్ష్మీనారాయణ లు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్‌లో నూతన సబ్‌రిజిస్ట్రార్‌గా రేగళ్ల రాము బాధ్యతలు

సుల్తానాబాద్, జూలై 27: (ప్రజా జ్యోతి) భూపాలపల్లి నుంచి బదిలీపై వచ్చిన రేగళ్ల రాము సోమవారం సుల్తానాబాద్ నూతన సబ్‌రిజిస్ట్రాం ా గా బాధ్యతలు స్వీకరించారు. ప్రజలకు వేగవంతమైన, పారదర్శక సేవలు అందించేలా విధులు నిర్వహిస్తానని ఈ సందర్భంగా తెలిపా రు. అనంతరం మున్సిపల్ 6వ వార్డు కౌన్సిలర్ భాకం సాయికిరణ్ యాద వ్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# యువతపై దమనకాండకు కేంద్ర ప్రభుత్వానిదే బాధ్యత:

### -బండి సంజయ్ యువత కోసం ఇప్పటికైనా పెదవులు విప్పాలి

### యువతపై పెట్టిన కేసులు ఎత్తివేయాలి..

### – మాజీ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



కరీంనగర్ టౌన్,జూలై 27( ప్రజాజ్యోతి ) యువతపై జరిగిన దమనకాండకు కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని మాజీ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ వైఫల్యాల కారణంగానే నీట్ పరీక్షా పత్రాల లీకేజీలు జరిగి, అనేక మంది విద్యార్థుల జీవితాలు చిన్నాభిన్నమయ్యాయని ఆరోపించారు. పరీక్షా పత్రాల లీకేజీలను నిరసిస్తూ యువత ధర్నాలు చేస్తే, వారిపై పోలీసులు బాష్పవాయువు, లాఠీచార్జ్, పెల్లెట్ గన్స్‌తో దాడి చేయడం దారుణమన్నారు. ఈ ఘటనల్లో వందలాది మంది యువకులు, యువతులు గాయపడటానికి కేంద్ర ప్రభుత్వమే కారణమని విమర్శించారు. కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ యువతకు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. ఆవేశపూరిత ప్రసంగాలతో యువతను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసి రాజకీయంగా ఉపయోగించుకోవడం కాకుండా, యువత న్యాయం కోసం పోరాడుతున్న సమయంలో చిత్తశుద్ధిని ప్రదర్శించాలని నరేందర్ రెడ్డి అన్నారు. యువతకు అండగా నిలవాల్సిన బాధ్యత బండి సంజయ్‌పై ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించిన విధంగా యువతకు 21 సంవత్సరాలకే చట్టసభల్లోకి వెళ్లే అవకాశం కల్పించేలా బిల్లు రూపొందించాలని డిమాండ్ చేశారు. యువకులపై నమోదు చేసిన క్రిమినల్ కేసులను ఎత్తివేయాలని, ఘటనల్లో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. యువతపై జరిగిన దాష్టీకానికి బాధ్యత వహిస్తూ ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా దేశంలోని యువతకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేశారని ఆరోపించారు. ప్రతి చిన్న విషయానికి ప్రభుత్వాన్ని విమర్శించే మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే గంగుల కమలాకర్.. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో జరిగిన ప్రశ్నాపత్రాల లీకేజీలు, పోటీ పరీక్షల రద్దుపై ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. గ్రూప్–1తో పాటు వివిధ పోటీ పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించి సుమారు 70 వేల ఉద్యోగాలు భర్తీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఇప్పటికైనా కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ యువత సమస్యలపై స్పందించి, వారి న్యాయం కోసం గళం విప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు తాజొద్దీన్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, జీడి రమేష్, ఎల్లారెడ్డి, మిర్యాల శ్రీధర్ రెడ్డి, షబానా మహమ్మద్ షెహన్నా, సాయిరాం, ముల్కల యోన, మాసుం ఖాన్, జిలుకర రమేష్, బత్తుల రాజ్ కుమార్, ఇమామ్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# బేసిక్ ఫౌండేషన్ కోర్సు కోచింగ్ సత్వరమే ప్రారంభించాలి



### – జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ బ్యూరో, జులై 27 (ప్రజాజ్యోతి ) డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ కరీంనగర్ స్టడీ సర్కిల్ ద్వారా వివిధ పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కోసం నిర్వహించే బేసిక్ ఫౌండేషన్ కోర్సు కోచింగ్ తరగతులను సత్వరమే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం రాత్రి కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బేసిక్ ఫౌండేషన్ కోర్సు నిర్వహణ, అధ్యాపకుల నియామకం, విద్యార్థులకు వసతుల కల్పన తదితర అంశాలపై అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, డీఆర్వో స్వామి, సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ భాగ్యలక్ష్మి, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి తిరుపతిరావు, ఇతర అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి జాప్యం లేకుండా బేసిక్ ఫౌండేషన్ కోర్సు కోచింగ్ తరగతులను ప్రారంభించి, వివిధ పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు నాణ్యమైన శిక్షణ అందించాలని సూచించారు. కోచింగ్ నిర్వహణకు అవసరమైన 21 మంది ఫ్యాకల్టీ నియామక ప్రక్రియను వేగవంతం చేయాలని, గతంలో ఎంపిక చేసిన అభ్యర్థులను మరోసారి డెమోకు పిలిపించి ప్రతిభ ఆధారంగా తుది ఎంపిక చేపట్టాలని ఆదేశించారు. దాదాపు 100 మంది విద్యార్థులకు జూలై నుంచి నవంబర్––డిసెంబర్ వరకు బేసిక్ ఫౌండేషన్ కోర్సు కోచింగ్ అందించేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. శిక్షణ పొందే విద్యార్థులకు భోజనం, హాస్టల్ వసతి, తాగునీరు, అధ్యయనానికి అనువైన వాతావరణంతో పాటు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. పోటీ పరీక్షల్లో విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించేలా నాణ్యమైన బోధన అందించాలని, ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అంతరాయాలు లేకుండా కోచింగ్ తరగతులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా విజయవంతం చేయాలని ఆదేశించారు. డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ కరీంనగర్ స్టడీ సర్కిల్ ద్వారా నిర్వహించే ఈ బేసిక్ ఫౌండేషన్ కోర్సు పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు ఎంతో ఉపయోగకరంగా ఉండేలా అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా స్పష్టం చేశారు.

# ఆర్ఓబీ పనులపై కేంద్ర మంత్రి ఫోకస్.

## - వర్షాకాలంలో ఇబ్బంది రాకుండా చర్యలు



**కరీంనగర్ బ్యూరో, జులై 27( ప్రజాజ్యోతి )** కరీంనగర్ సమీపంలోని తీగలగుట్ట ఆర్ఓబి నిర్మాణంలో మరింత వేగాన్ని పెంచే విధంగా కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రత్యేక దృష్టిని సారించారు. ప్రతిరోజు కరీంనగర్ చొప్పదండి మార్గంలో ప్రయాణికులు పడుతున్న వెతలను తీర్చేందుకు అక్కడ చేపట్టాల్సిన పనులను సత్వరం కొనసాగించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రతోపాటు ఆర్ అండ్ బి, రైల్వే అధికారులను కోరారు. సర్వీస్ రోడ్లు, భూసేకరణతో పాటు అనుబంధ పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పనుల్లో ఎలాంటి జాప్యం జరగొద్దని ఇదివరకే గుత్తేదారు, ఇంజినీరింగ్ అధికారులకు స్పష్టం చేశారు. సేతు బంధు పథకం కింద రూ. 154 కోట్లను కేంద్రం నుంచి మంజూరు చేయించినా.. స్థానికంగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి చెప్పట్టాల్సిన భూసేకరణలో ఆలస్యం జరిగింది. వంతెనకు ఇరువైపులా నిర్మించాల్సిన సర్వీసు రోడ్ల విషయంలోనూ, డ్రెయినేజీ పరంగా ఆలస్యం అవుతుండటంతో మూడు నెలల కిందట ప్రత్యేకంగా సర్వీస్ రోడ్డుకు కేంద్ర మంత్రి నిధులను కేటాయించారు. అయితే ఈ వర్షాకాలంలోపు పనులు పూర్తవ్వలని గత సమీక్షలో ఆదేశించినా జాప్యం జరిగింది. దీంతో ఈ వానాకాలం లో.. మరింత ఇబ్బంది ఏర్పడుతుందని స్థానిక తీగలగట్టపల్లి ప్రజలు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి దృష్టికి తేవడంతో.. అక్కడి పనులను పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ని కోరారు. దీంతో సోమ వారం కలెక్టర్ చిత్ర మిశ్రా ఆర్వోబీ వద్దకు వెళ్లి అక్కడి నిర్మాణ పురోగతిని గమనించారు. పనులు వేగంగా సాగేందుకు అవసరమైన చర్యలను వెంటనే చేపట్టాలని అధికారులకు సూచించారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. వాస్తవానికి తీగలగుట్టపల్లి ఆర్వోబీ నిర్మాణ పనుల తీరుపై కేంద్ర హోంశాఖ సహాయమంత్రి ఇప్పటికే పలుమార్లు క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించారు. ఈ ఏడాది చివరిలోగా ఆర్వోబీ పూర్తి చేసి వాహనదారుల ఇక్కట్లను తీర్చాలనే కృతనిశ్చయంతో బండి సంజయ్ ఉన్నారు.

కరీంనగర్ సమీపంలోని తీగలగుట్ట ఆర్ఓబి నిర్మాణంలో మరింత వేగాన్ని పెంచే విధంగా కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రత్యేక దృష్టిని సారించారు. ప్రతిరోజు కరీంనగర్ చొప్పదండి మార్గంలో ప్రయాణికులు పడుతున్న వెతలను తీర్చేందుకు అక్కడ చేపట్టాల్సిన పనులను సత్వరం కొనసాగించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రతోపాటు ఆర్ అండ్ బి, రైల్వే అధికారులను కోరారు. సర్వీస్ రోడ్లు, భూసేకరణతో పాటు అనుబంధ పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పనుల్లో ఎలాంటి జాప్యం జరగొద్దని ఇదివరకే గుత్తేదారు, ఇంజినీరింగ్ అధికారులకు స్పష్టం చేశారు. సేతు బంధు పథకం కింద రూ. 154 కోట్లను కేంద్రం నుంచి మంజూరు చేయించినా.. స్థానికంగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి చెప్పట్టాల్సిన భూసేకరణలో ఆలస్యం జరిగింది. వంతెనకు ఇరువైపులా నిర్మించాల్సిన సర్వీసు రోడ్ల విషయంలోనూ, డ్రెయినేజీ పరంగా ఆలస్యం అవుతుండటంతో మూడు నెలల కిందట ప్రత్యేకంగా సర్వీస్ రోడ్డుకు కేంద్ర మంత్రి నిధులను కేటాయించారు. అయితే ఈ వర్షాకాలంలోపు పనులు పూర్తవ్వలని గత సమీక్షలో ఆదేశించినా జాప్యం జరిగింది. దీంతో ఈ వానాకాలం లో.. మరింత ఇబ్బంది ఏర్పడుతుందని స్థానిక తీగలగుట్టపల్లి ప్రజలు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి దృష్టికి తేవడంతో.. అక్కడి పనులను పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ని కోరారు. దీంతో సోమవారం కలెక్టర్ చిత్ర మిశ్రా ఆర్వోబీ వద్దకు వెళ్లి అక్కడి నిర్మాణ పురోగతిని గమనించారు. పనులు వేగంగా సాగేందుకు అవసరమైన చర్యలను వెంటనే చేపట్టాలని అధికారులకు సూచించారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీస ుకోవాలని స్పష్టం చేశారు. వాస్తవానికి తీగలగుట్టపల్లి ఆర్వోబీ నిర్మాణ పనుల తీరుపై కేంద్ర హోంశాఖ సహాయమంత్రి ఇప్పటికే పలుమార్లు క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించారు. ఈ ఏడాది చివరిలోగా ఆర్వోబీ పూర్తి చేసి వాహనదారుల ఇక్కట్లను తీర్చాలనే కృతనిశ్చయంతో బండి సంజయ్ ఉన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియ విజయవంతం కావడానికి పార్టీ శ్రేణులంతా సమన్వయంతో పనిచేయాలని

**తిమ్మాపూర్, జులై 27( ప్రజాజ్యోతి )** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్‌లో సోమవారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎస్ఐఆర్ ఇంటింటి గణన ప్రక్రియపై మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పార్టీ బీఎల్ఏలు, పార్టీ మండలాధ్యక్షులు, ముఖ్యనాయకులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మానకొండూర్ నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల్లో బూత్‌ల వారీగా ఎస్ఐఆర్ ప్రక్రియను నూటికి నూరు శాతం పూర్తి చేయాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా నమోదు చేయడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ఎస్ఐఆర్ ప్రక్రియ విజయవంతం కావడానికి పార్టీ శ్రేణులంతా సమన్వయంతో పనిచేయాలని, ఎలాంటి లోపాలు లేకుండా ఇంటింటి గణనను పూర్తి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ కూన శ్రీశైలం గౌడ్, పార్లమెంట్ నియోజకవర్గ సర్ ఇంచార్జీ సుంతోష్ ముదిరాజ్, మానకొండూర్ నియోజకవర్గ సర్ ఇంచార్జి గిరి కొండల్ రెడ్డి, పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అధ్యక్షులు



ఒగ్గు దామోదర్, తాళ్లపల్లి సంపత్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు బండారి రమేశ్ తిమ్మాపూర్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి మానకొండూర్, బండారి తిరుపతి శంకరపట్నం, లింగాల శ్రీనివాస్ బెజ్జంకి, మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, నుస్తులాపూర్ సింగిల్ విండో చైర్మన్ మోరపల్లి రమణారెడ్డి, బొట్ల కిషన్, మాతంగి సహదేవ్, దుర్గం తిరుపతి, శానగొండ శ్రావణ్, బి. మహేందర్, బొంగోని సునిల్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల తల్లిదండ్రులలో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు



**తిమ్మాపూర్, జులై 27 ( ప్రజాజ్యోతి ):-** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రం లో సోమవారం రోడ్డు భద్రతా హామీ ధృవపత్రం కార్యక్రమానికి సంబంధించి, కరీంనగర్ డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ మార్గదర్శకత్వంలో, కరీంనగర్ జిల్లా రవాణా అధికారి ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా రవాణా కార్యాలయంలో ఒక సమావేశం జరిగింది. డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ రోడ్డు భద్రతా కమిటీ కన్వీనర్ అయిన కుమారి అఫ్రిన్ సిద్ధిఖీ, జిల్లా రవాణా కార్యాలయాన్ని సందర్శించి, ఈ కార్యక్రమం అమలుపై మండల విద్యాధికారులు ప్రధానోపాధ్యాయులు పాఠశాల సంఘ సభ్యులకు వివరించారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం, 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు రోడ్డు భద్రతపై తమ తల్లిదండ్రులకు చేతితో ఒక లేఖ రాయడం, ఆ లేఖపై వారి తల్లిదండ్రుల సంతకాలను హామీ పత్రంగా తీసుకుని, దానిని తమతమ పాఠశాలలకు సమర్పించడం ద్వారా విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులలో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడం. ఈ సమావేశానికి ఎంవీఐలు, ఎంవీఐలు, ఆర్టీఎ సభ్యులు రాహుల్, ఎంఈఓ లు, పాఠశాల సంఘ సభ్యులు ప్రధానోపాధ్యాయులు తదితరులు హాజరయ్యారు.

# కళాభారతి లో 'ప్రజావాణి'



**కరీంనగర్ కార్పొరేషన్, జులై 27(ప్రజా జ్యోతి ):-** కరీంనగర్ నగరపాలక సంస్థ ఆవరణలోని కళాభారతి లో సోమవారం 'ప్రజావాణి' కార్యక్రమం జరిగింది. నగరపాలక సంస్థ అదనపు కమీషనర్ ఆయాజ్, డిప్యూటీ కమీషనర్ ఖాధర్ మొహియుద్దీన్, అసిస్టెంట్ కమీషనర్ రాజమనోహర్ నగరంలోని పలు డివిజన్లకు చెందిన ప్రజల నుండి వివిధ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించారు. నగరపాలక సంస్థలో గల ఇంజనీరింగ్ 5, టౌన్ ప్లానింగ్ 11, రెవెన్యూ 1, సానిటేషన్ 3, ఇందిరమ్మ 1 చొప్పున మొత్తం 21ధరఖాస్తులు రావడం జరిగింది. ఇందులో ప్రధానంగా టౌన్ ప్లానింగ్ విభాగం నుండి ఆక్రమణల తొలగింపు, అనాథరైజ్డ్ కన్‌స్ట్రక్షన్స్, ఇల్లీగల్ కన్స్ట్రక్షన్స్ సమస్యలు, రెవెన్యూ విభాగం నుండి టాక్స్ రివిజన్, న్యూ ప్రాపర్టీ, నల్లా కనెక్షన్, వాటర్ సమస్య, ఇందిరమ్మ తదితర సంబంధించి అంశాల పరిష్కారం పై ఆర్జీలు రావడం జరిగింది. ప్రజావాణికి వచ్చిన ప్రతి దరఖాస్తును క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసి పరిష్కరించేలా చర్యలు తీస్కోవాలని సెక్షన్ల వారిగా అధికారులకు ఆదేశించారు. వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లో పెట్టకుండా వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో డిసిపి బషీరొద్దిన్, సూపరింటెండెంట్లు షాహిదా పలువురు అధికారులు పాల్గొన్నారు.

## టవర్ సర్కిల్ సమీపంలో పేయిడ్ పార్కింగ్ స్థలం అందుబాటులోకి: కమీషనర్ ప్రఫుల్ దేశాయ్



కరీంనగర్ కార్పొరేషన్, జులై 27 (ప్రజాజ్యోతి):- నగరంలో పెరుగుతున్న వాహనాల రాకపోకలు, ట్రాఫిక్ సమస్యల దృష్ట్యా...ప్రజలు వ్యాపారుల సౌలభ్యం కోసం నూతన పార్కింగ్ స్థలాన్ని అందుబాటులోకి తెచ్చామని కరీంనగర్ నగరపాలక సంస్థ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ ఒక ప్రకటనలో తెలిపారు. టవర్ సర్కిల్ సమీపంలో నగరపాలక సంస్థ ద్వారా ఇటీవలే అధునీకరించిన ఐడీఎస్ఎంటీ భవనం షాపింగ్ కాంప్లెక్స్ గ్రౌండ్ ఫ్లోర్ లో సంబంధిత పార్కింగ్ స్థలాన్ని ప్రత్యేకంగా అభివృద్ధి చేసినట్లు వెల్లడించారు. ప్రధాన వాణిజ్య ప్రాంతమైన టవర్ సర్కిల్ లో కొనుగోళ్లు, ఇతర పనుల నిమిత్తం వచ్చే వాహనదారులకు ఇబ్బంది కలగకుండా సోమవారం నుండే ఈ సదుపాయాన్ని పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీస్కొచ్చామని తెలిపారు. ?టవర్ సర్కిల్ ఏరియా మరియు కూరగాయల మార్కెట్ ప్రాంతంలో రోడ్ల పై యథేచ్ఛగా వాహనాలను నిలపడం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలగడమే కాకుండా ఈ ప్రాంతానికి షాపింగ్, ఇతర పనుల కోసం వచ్చే ప్రజలకు ఇబ్బందులు తలెత్తడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడకుండా అధునాతన ఐడీఎస్ఎంటీ కాంప్లెక్స్ గ్రౌండ్ ఫ్లోర్ లో గల పార్కింగ్ స్థలాన్ని సద్వినియోగం చేసుకొని ట్రాఫిక్ నివారణకు సహకరించాలని కోరారు. పార్కింగ్ నిర్వహణ నిమిత్తం వాహనాల రకాన్ని బట్టి గంటల వారిగా ( అవర్లీ బేసిక్) నామమాత్రపు ఫీజును నిర్ణయించడం జరిగిందని తెలిపారు. దిగువన తెలిపిన ఫీజు వివరాల ప్రకారం వాహనదారులు గంటల చొప్పున ఫీజ్ చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు.

**పార్కింగ్ ఫీజు వివరాలు**

ద్విచక్ర వాహనంకు: 2 గంటకు 10 రూ., 3గంటలకు 15 రూ., 4గంటలకు 20రూ, 5గంటలకు 25రూ., 6గంటలకు 30రూ., 12 గంటలకు 35 రూ., 24గంటలకు 40 రూ., మూడు చక్రాల వాహనంకు: 2 గంటలకు 15 రూ., 3గంటలకు 20 రూ., 4గంటలకు 30 రూ., 5గంటలకు 40 రూ., 6గంటలకు 50 రూ., 12 గంటలకు 60 రూ., 24గంటలకు 70 రూ., నాలుగు చక్రాల వాహనంకు: 2గంటలకు 20రూ., 3గంటలకు 30రూ., 4గంటలకు 40రూ., 5గంటలకు 50రూ., 6గంటలకు 60రూ., 12గంటలకు 70రూ., 24గంటలకు 100రూ., నిర్ణయించడం జరిగింది.

## కేజీబీవీలో సదుపాయాల తనిఖీ



కొడిమ్యాల, జులై 27,(ప్రజాజ్యోతి): మండలం సంద్రాలపల్లి గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంను ఎంపీడీవో స్వరూప సోమవారం సందర్శించారు. సంద్రాలపల్లి స్వయం సహాయక సంఘాల మహిళలు కుట్టించిన విద్యార్థినుల యూనిఫాంలను పరి శీలించారు. అనంతరం యూనిఫాంలు కుట్టిన మహిళలు, విద్యార్థినులు, పాఠశాల సిబ్బందితో మాట్లాడారు. తరగతి గదులు, వంటశాలలను పరిశీలించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ లావణ్య, ఏపీఎం మల్లేశం, మండల సమాఖ్య అధ్యక్షురాలు పద్మ, వీఓఏ దుర్గేష్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# సర్వంగ సుందరంగా వేములవాడ పట్టణ అభివృద్ధి

**–రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**–నూతన సెంట్రల్ లైటింగ్ ప్రారంభించిన విప్**



వేములవాడ,జులై,27:ప్రజాజ్యోతి. సర్వంగ సుందరంగా వేములవాడ పట్టణ అభివృద్ధి చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు..వేములవాడ పట్టణ బ్యూటిఫికేషన్‌లో భాగంగా రూ. 2.65 కోట్ల వ్యయంతో సెంట్రల్ లైటింగ్ వ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు ..వారు మాట్లాడుతూ మొదటి, రెండో బైపాస్ రోడ్లలోని ప్రధాన ప్రాంతాల్లో 150 విద్యుత్ స్తంభాలు, 300 ఎల్ఈడీ లైట్లను ఏర్పాటు చేశామని చెప్పారు.మరో 82 విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు కూడా అనుమతులు కోరామని, అవి కూడా త్వరలోనే పూర్తవుతాయని తెలిపారు. ఈ లైటింగ్ వ్యవస్థ వల్ల రాత్రి వేళల్లో భక్తులు, ప్రయాణికులకు మెరుగైన భద్రత లభిస్తుందని, వేములవాడ పట్టణం మరింత ఆకర్షణీయంగా మారుతుందని పేర్కొన్నారు.80 అడుగుల ప్రధాన రహదారిపై కూడా ప్రత్యేక డిజైన్‌తో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నంది, త్రిశూలం ఆకృతులతో సెల్ఫీ పాయింట్లు ఏర్పాటు చేసి భక్తులను ఆకట్టుకునేలా అభివృద్ధి చేపడుతున్నామని చెప్పారు.తిప్పాపూర్ బస్టాండ్ ఆధునీకరణకు రూ. 1.60 కోట్లు కేటాయించామని, అక్కడి నుంచి రాజన్న ఆలయానికి భక్తులు నేరుగా చేరుకునేలా కొత్త బ్రిడ్జి నిర్మిస్తున్నామని తెలిపారు. బస్టాండ్‌లో దిగిన ప్రయాణికులు సులభంగా ఆలయానికి చేరుకునేలా ప్రత్యేక మార్గాన్ని రూపొందిస్తున్నట్లు చెప్పారు.వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మరో రూ. 99.40 కోట్లు మంజూరు చేయడంతో ఆలయ అభివృద్ధి పనులు మరింత వేగవంతం కానున్నాయని తెలిపారు. ప్రస్తుతం ఆలయ అభివృద్ధికి ఇప్పటికే సుమారు రూ. 150 కోట్లు వెచ్చించగా, తాజా నిధులతో కలిపి మొత్తం రూ. 249.40 కోట్లతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. ఇప్పటికే 45 శాతం పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేస్తామని పేర్కొన్నారు.వేములవాడ రాజన్న ఆలయాన్ని భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలిచేలా నిర్మిస్తున్నామని తెలిపారు. ఆలయ నిర్మాణం మరో వందేళ్ళు కాదు, వెయ్యేళ్ల పాటు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేలా స్థపతులు, ఆర్కిటెక్టులు ప్రత్యేక ప్రణాళిక రూపొందించారని చెప్పారు.భారతదేశం లోని ప్రాచీన దేవాలయాలను పరిశీలించి వాటి నిర్మాణ శైలిని అధ్యయనం చేసిన నిపుణుల సూచనల మేరకు వేములవాడ ఆలయ అభివృద్ధి కొనసాగుతోందన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతి కలిగేలా ప్రతి నిర్మాణాన్ని ఆగమ శాస్త్రానికి అనుగుణంగా చేపడుతున్నామని తెలిపారు. ఒక నెల ఆలస్యమైనా నాణ్యత విషయంలో రాజీ పడబోమని స్పష్టం చేశారు.ఇటీవల శృంగేరి పీఠాధిపతి జగద్గురు శ్రీ విధుశేఖర భారతి స్వామీ ఆశీస్సులు తీసుకున్నామని, వారి సూచనల మేరకు విమాన గోపురం నిర్మాణం సహా మిగిలిన పనులను పూర్తి చేస్తామని వెల్లడించారు.వేములవాడ టెంపుల్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్‌గా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో జరిగిన సమావేశంలో ఆలయ అభివృద్ధికి మరో రూ. 99.40 కోట్లు అవసరమని వివరించామని, వెంటనే ప్రభుత్వం జీవో జారీ చేసి నిధులు మంజూరు చేసిందని తెలిపారు. ముఖ్యమంత్రి స్వయంగా పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారని చెప్పారు. ఈ పనులపై సమీక్ష నిర్వహించేందుకు ముఖ్యమంత్రి ఓఎస్డీతో ప్రత్యేక సమావేశం కూడా ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.గతంలో నిలిచిపోయిన బద్దిపోచమ్మ ఆలయం, టూరిజం ప్రాజెక్టులకు సంబంధించిన రూ. 20 కోట్ల నిధులను తిరిగి సాధించామని విప్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో జరిగిన సమావేశంలో సమస్యను వివరించగా, వారంలోపే ఆ నిధులు జిల్లా కలెక్టర్ ఖాతాలో జమ అయ్యాయని చెప్పారు. ప్రస్తుతం బద్దిపోచమ్మ ఆలయం, భారీ శివుడి విగ్రహం, టూరిజం ప్రాజెక్టులకు సంబంధించిన పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. 2015లో శంకుస్థాపన జరిగినప్పటికీ అప్పట్లో భూసేకరణకు అవసరమైన నిధులు కేటాయించకపోవడంతో పనులు ముందుకు సాగలేదన్నారు. తాము భూమిపూజ నిర్వహించే సమయంలోనే ఓ బాధితురాలు నష్టపరిహారం చెల్లించకుండా పనులు ఎలా ప్రారంభిస్తారని ప్రశ్నించడంతో సమస్య తీవ్రత తెలిసిందన్నారు.భూసేకరణకు రూ. 6.96 కోట్లు అవసరమవడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహకారంతో ఆ నిధులు మంజూరు చేయించామని తెలిపారు. ఆ మొత్తాన్ని బాధితులకు చెల్లించిన తర్వాతే బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించామని చెప్పారు. ప్రస్తుతం బ్రిడ్జికి సంబంధించిన అన్ని ప్రధాన స్లాబ్ పనులు పూర్తయ్యాయని, త్వరలోనే నిర్మాణాన్ని పూర్తి చేస్తామని వెల్లడించారు.సోషల్ మీడియాలో రూ. 6.96 కోట్లతో బ్రిడ్జి నిర్మాణం జరుగుతోందని జరుగుతున్న ప్రచారం అవాస్తవమని, ఆ మొత్తం పూర్తిగా భూసేకరణ, నష్టపరిహారం కోసమే ఖర్చు చేశామని స్పష్టం చేశారు.జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతం సుమారు రూ. 1000 కోట్ల విలువైన అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని విప్ తెలిపారు. వేములవాడ పట్టణం, రాజన్న ఆలయాన్ని రెండు కళ్లలా అభివృద్ధి చేస్తూనే పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

# మాట్లాడే నాలుక కన్నా సాయం చేసే చేతులు మిన్న సర్పంచులు అరవింద్ జలంధర్



(గొల్లపెల్లి జులై 27 ప్రజాజ్యోతి) గొల్లపెల్లి మండలం లోని గంగాదేవిపల్లె గ్రామానికి చెందినటువంటి బోయపోతు శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యం కారణంగా మృతి చెందడం తో వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగా లేనందున రాఘవపట్నం గంగాదేవిపల్లె గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు యువకులు ప్రజలు దయా హృదయంతో తోచిన విధంగా ఆర్థిక సహాయం మొత్తం 57100 యాభై ఏడు వేల ఒక వంద రూపాయలు వారి కుటుంబానికి ఆర్జీపి సేవాసమితి ద్వారా అందచేయడం జరిగింది వారి కుటుంబ సభ్యులు దాతలకు పేరు పేరున కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది ఓదార్చే మాటలకన్నా సహాయం చేసే చేతులే మిన్న ఈ కార్యక్రమంలో సర్పంచ్లు కాసారపు భవాని అరవింద్ గౌడ్ కొలకాని జలంధర్ ఉపసర్పంచ్ ఓరుగంటి మణి సాయి మాజీ ఉపసర్పంచు లు వొడ్నాల అంజయ్య కాసాని చంద్రశేఖర్ కాళ్ళ రమేష్ ఆర్జీపీ సేవా సమితి అడ్మిన్ తడవేణి రమేష్ బోయపోతు అంజయ్య గ్రామ పెద్దలు మరియు తదితరులు పాల్గొనడం జరిగింది

# కోరుట్ల నియోజకవర్గ స్థాయి జనసేన నాయకుల సమావేశం విజయవంతం



కోరుట్ల జులై 27 ప్రజాజ్యోతి ఆగస్టు 08వ తేది శనివారం రోజున జరుగబోయే నిజామాబాద్ మహా సభ పార్లమెంట్ స్థాయి జనసేన పార్టీ సమావేశం కొరకు ఈ రోజు కోరుట్ల పట్టణంలోని శ్రీ వాసవి కళ్యాణ మండపంలో తెలంగాణ రాష్ట్ర నాయకులు శ్రీ మీసాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కోరుట్ల నియోజకవర్గ గ్రామ, మండల స్థాయి జనసేన పార్టీ నాయకుల సమావేశం ఉత్సాహవంతంగా జరిగింది. రాబోయేఎంపీటీసీ, జడ్పీటీసీ, జీహెచ్ ఎంసీ ఎన్నికల్లో కూడా జనసేన పార్టీ నాయకులు పోటీ చేయబోతున్నారు అని, అందుకోసం పార్టీ తరపున నాయకులను సన్నద్ధం చేయడానికి ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశాం అని తెలిపారు, రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కూడా ప్రజలు ప్రత్యామ్నాయ పార్టీ కోసం ఎదురు చూస్తున్నారని అది జనసేన పార్టీయే అని అందుకోసం పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ కార్యాచరణ సిద్ధం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ వీర మహిళలు వోద్నాల సౌజన్య, కవిత, లహరి నియోజకవర్గ సీనియర్ నాయకులు వోద్నాల రామారావు, అల్లగట్ల సురేష్, బసవేని రమేష్, ఎలుగందుల అజయ్, సాయి కృష్ణ, విజయ్, రంజిత్, శశి, రాజు, రాకేష్, ప్రభాకర్,గంగాధర్, ఆనంద్, గంగం అజయ్, వెంకటేష్, మారుతి, సంపత్, సంజీవ్ మరియు నిజామాబాద్ పార్లమెంట్లోని బాల్కొండ, ఆర్మూర్, జగిత్యాల, బోధన్ నియోజకవర్గాల నాయకులు కూడ పాల్గొన్నారు.



## సెర్ప్--బ్యాంకుల సమన్వయంతోనే రుణాలు



కొడిమ్యాల, జులై 27 (ప్రజాజ్యోతి): స్వయం సహాయక సంఘాలకు రుణాల మంజూరులో సెర్ప్--బ్యాంకుల మధ్య సమన్వయం ఉంటేనే రుణాల పంపిణీ వేగవంతమవుతుందని ఎల్‌డీఎం రామ్‌కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సెర్ప్ కార్యాలయంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొడిమ్యాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సీబీఆర్ఎం సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హత కలిగిన స్వయం సహాయక సంఘాల రుణ దరఖాస్తులకు అవసరమైన పత్రాలను సకాలంలో సమర్పించాలని సూచించారు. బ్యాంకు అధికారులు, సెర్ప్ సిబ్బంది పరస్పర సమన్వయంతో పనిచేస్తే సంఘాలకు రుణాలు త్వరితగతిన అందుతాయని తెలిపారు. సమావేశంలో రీజినల్ అధికారులు, యూనియన్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ సతీష్, సీసీలు వీరకుమార్, స్వరూప, బ్యాంకు శాఖ పరిధిలోని వీఓఏలు తదితరులు పాల్గొన్నారు.

## డీజీపీని మర్యాదపూర్వకంగా కలిసిన జువ్వాడి నర్సింగరావు



కోరుట్ల జులై 27 ప్రజాజ్యోతి హైదరాబాద్ లోని డిజీపి కార్యాలయంలో సోమవారం డిజిపి సీవీ ఆనంద్ ను తెలంగాణ రాష్ట్ర తొలి వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు మర్యాదపూర్వకంగా కలిసి, పూల బొకేను అందజేసి, శాలువాతో సత్కరించారు. డీజీపీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సీవీ ఆనంద్ కు జువ్వాడి నర్సింగరావు శుభాకాంక్షలు తెలిపారు..

## టీఆర్ఎస్ కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జిగా డాక్టర్ రఘు నియామకం

### – పార్టీ బలోపేతానికి కీలక బాధ్యతలు అప్పగించిన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



కోరుట్ల, జూలై 27 ప్రజాజ్యోతి తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జిగా ప్రముఖ వైద్యుడు డాక్టర్ రఘును పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నియమించారు. ఈ మేరకు సోమవారం అధికారిక నియామక పత్రాన్ని విడుదల చేస్తూ పార్టీ సంస్థాగత బలోపేతంలో భాగంగా ఈ బాధ్యతలను అప్పగించారు. ఇటీవల కోరుట్లలో ఘనంగా నిర్వహించిన పాంచజన్య సంకల్ప సభలో డాక్టర్ రఘు తన అనుచరులతో కలిసి తెలంగాణ రక్షణ సేనలో చేరిన విషయం తెలిసిందే. ఆ సందర్భంగా మాట్లాడిన కల్వకుంట్ల కవిత, డాక్టర్ రఘు చేరికతో పార్టీకి మరింత బలం చేకూరిందని పేర్కొన్నారు. కోరుట్ల నియోజకవర్గంలో గ్రామ స్థాయి నుంచి పార్టీని విస్తరింపజేసి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. కోరుట్ల నియోజకవర్గంలో పార్టీ నిర్మాణాన్ని మరింత పటిష్ఠం చేయడంతో పాటు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని డాక్టర్ రఘుకు పార్టీ నాయకత్వం సూచించింది. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పార్టీ శ్రేణులను సమన్వయం చేస్తూ సంస్థాగతంగా మరింత బలోపేతం చేయాలని బాధ్యతలు అప్పగించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఈ నియామకంపై స్పందించిన డాక్టర్ రఘు, తనపై నమ్మకం ఉంచి కీలక బాధ్యతలు అప్పగించిన పార్టీ జాతీయ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఆశయాలకు అనుగుణంగా కోరుట్ల నియోజకవర్గంలో ప్రజల మధ్య పనిచేస్తూ పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. డాక్టర్ రఘు నియామకాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హర్షాతిరేకాలతో స్వాగతించారు. ఆయన నాయకత్వంలో కోరుట్ల నియోజకవర్గంలో తెలంగాణ రక్షణ సేన మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రయాణికుల సౌకర్యార్థం పలు రూట్లలో ఆర్టీసీ బస్సులు నడపాలి

### – బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ అనూప్ రావు

కోరుట్ల జులై 27 ప్రజాజ్యోతి రవాణా సౌకర్యం లేని పలు ప్రాంతాలకు ఆర్టీసీ బస్సులు నడపాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కోరుట్ల నియోజకవర్గ డాక్టర్ అనూప్ రావు కోరారు. కోరుట్ల పట్టణ భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు కస్తూరి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో సోమవారం కోరుట్ల పట్టణానికి పలు రూట్లలో బస్సు ట్రిప్పులను నడపాలని కోరుతూ, ఆర్టీసీ డిపో మేనేజర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ అను రావు మాట్లాడుతూ.. కోరుట్ల పట్టణానికి పలు గ్రామాల పలు గ్రామాలకు నుండి బస్సు రవాణా సౌకర్యం లేక ప్రజలు, విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురి అవ్వడమే కాకుండా, వ్యాపారాలు, కిరాణా, వర్తక సంఘం, బట్టల వ్యాపారస్తులు, పలు ఆసుపత్రులకు రాక వ్యాపారం సరిగా జరగక, పట్టణ వ్యాపారస్తులే కాకుండా కోరుట్ల పట్టణ అభివృద్ధి కూడా . కుంటుపడుతుందన్నారు. కోరుట్ల అర్బన్ కాలనీ, హనుమాన్ నగర్ (ఏసుకోని గుట్ట) నుండి కల్లూరు ఆదర్శ మోడల్ స్కూల్. ఖానాపూర్ – కోరుట్ల వయా (ఓబులాపూర్, మోగిలి పేట్, ముత్యం పేట్, ఐలాపూర్), ధారాజ్ పల్లి– కోరుట్ల. వయా (మల్లాపూర్, రేగుంట, ధర్మారం, ఐలాపూర్), చింతకుంట– కోరుట్ల వయా (భూషణ్ రావు పేట్, కథలాపూర్), కోరుట్ల– హైదరాబాద్ ఉదయం 03 నుండి 04 గంటల మధ్య, 06 గంటల నుండి 08 గంటల మధ్య పలు గ్రామాల నుండి తొందరగా కోరుట్ల పట్టదానికి వచ్చే విధంగా బస్సులను వేయాలని డిపో మేనేజర్ కు విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమం చేపడతామని అన్నారు. ఈ కా



ర్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి సుదవేణి మహేష్, ఎండోమెంట్ జిల్లా కన్వీనర్ మాడవేణి నరేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు తులసి కృష్ణ, కౌన్సిలర్లు ఇందూరు తిరుమల వాసు, కలాల రాధా సాయి చంద్, గుగులావత్ శ్రీకాంత్, కోరుట్ల పట్టణ ప్రధాన కార్యదర్శి ఎర్ర రాజేందర్, చెట్ల పల్లి సాగర్, మేకల గణేష్, గందె నవీన్, ఉపాధ్యక్షులు మైదం సత్యనారాయణ, రాధారపు సత్య నారాయణ, తాళ్లపల్లి శ్రీనివాస్, దళిత మోర్చా అధ్యక్షులు బెక్కెం అశోక్, బిజెపి, బీజేవైఎం నాయకులు, పాల్గొన్నారు.